

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు'

తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | సోమవారం 12 అక్టోబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 22 | పేజీలు : 04, వెల రూ.2

ఢిల్లీ-చెన్నై ఇండిగో విమానంలో కలకలం.. శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్



ఢిల్లీ-చెన్నై ఇండిగో విమానంలో అగ్నిప్రమాదం

హైదరాబాద్‌కు అత్యవసరంగా మళ్లింపు

ప్రయాణికుడి పవర్ బ్యాంక్ కారణంగా చెలరేగిన మంటలు

వెంటనే అప్రమత్తమై మంటలార్పిన విమాన సిబ్బంది

ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని వెల్లడి

హైదరాబాద్: ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడి పవర్ బ్యాంక్ కారణంగా మంటలు చెలరేగడంతో తీవ్ర కలకలం రేగింది. విమానం గాల్లో ఉండగా ఈ ఘటన జరగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన విమాన సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన కారణంగా విమానాన్ని హైదరాబాద్‌లోని మిగతా..2లో

నేటి నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల్లో వీఐపీ సిఫార్సు లేఖలు బంద్

సామాన్యుల కోసం ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు రద్దు

రేపు ఉదయం బంగారు తిరుచి, రాత్రి పెద్దశేష వాహన సేవ

సర్వదర్శనానికి 8 గంటల సమయం

తిరుపతి : తిరుమల శ్రీవారి వార్షిక నవరాత్రి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యమిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్ని రకాల ఆర్జిత సేవలను, వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. ఈ రాత్రి 7 గంటలకు సేనాధిపతి విష్వక్సేనుల వారి ఊరేగింపుతో బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరగనుంది. మిగతా..2లో

ఆర్థిక నేరాల కేసుల నుంచి తప్పించుకునేందుకే జగన్ కాలయాపన చేస్తున్నారన్న మంత్రి



- ఈడీ విచారణకు రాజకీయ రంగు పులుముతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ
- వివేకా హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని తీవ్ర విమర్శలు
- అవినీతి సొమ్ముతో పెట్టిన సాక్షి పత్రికతో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- కేసుల విచారణ వేగవంతం చేసి నిజాలు బయటపెట్టాలని మంత్రి రవీంద్ర డిమాండ్

వాస్తవాలను పక్కదారి పట్టించి, వాటిని రాజకీయంగా వాడుకోవడమే జగన్ రాజకీయ నీతి అని

వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం

- రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పవన్ స్పష్టం
- వైసీపీ మద్దతుదారులు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు కేటాయించామని వెల్లడి
- రూ.2,052 కోట్లతో 'అడవితల్లి బాట 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి
- గత వైసీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని పార్టీ రంగుల కోసం దుర్వినియోగం చేసిందని విమర్శ



అమరావతి: "వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం. మేం అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా చూస్తున్నాం. ఏ పార్టీ బతకాలనేది కాదు, వ్యవస్థలు బతకాలి, గ్రామాలు బాగుపడాలి, ప్రజల జీవితాలు మెరుగుపడాలి. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత, వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా అవసరమైన నిధులు అందేలా చర్యలు తీసుకున్నాను" అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. మిగతా..2లో

అమ్మవారి ఆశీస్సులతో ఏపీ సుభిక్షంగా వర్ధిల్లాలి

- ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సీఎం చంద్రబాబు దసరా నవరాత్రుల శుభాకాంక్షలు
- అధర్మంపై ధర్మం గెలిచిన పండుగ దసరా అని వ్యాఖ్య
- ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్ష
- రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం (అక్టోబరు 11) ప్రారంభమవుతున్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు. దుష్టశక్తులపై దైవశక్తి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి దసరా పండుగ ప్రతీక అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నేడు ప్రారంభమవుతున్న శరన్నవరాత్రుల్లో అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో మిగతా..2లో

100 గిగావాట్ల దిశగా భారత్ అడుగులు- ప్రైవేట్ భాగస్వామ్యంతో 30 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి



- 2047 నాటికి దేశంలో 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రైవేట్ రంగానికి ద్వారాలు తెరిచినట్లు అణుశక్తి కమిషన్ చైర్మన్ అజిత్ కుమార్ మొహంతి వెల్లడించారు.

ఢిల్లీ : భారత అణు విద్యుత్ రంగంలో భారీ మార్పులకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. 2047 నాటికి దేశంలో 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని

సీఎం విజయ్‌తో కలిసి తమిళనాడును ముందుకు తీసుకెళ్తాం

- చెన్నై పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ, తమిళనాడు సీఎం విజయ్ ఒకే వేదికను పంచుకున్నారు.
- రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయని మోదీ పేర్కొన్నారు.



ఢిల్లీ :తమిళనాడు రాజధాని చెన్నైలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఒకే వేదికను పంచుకున్నారు. రాష్ట్రాల ఆకాంక్షలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపిన ప్రధాని మోదీ.. సీఎం విజయ్‌తో కలిసి తమిళనాడు అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. చెన్నై ట్రేడ్ సెంటర్, ఐఐటీ మద్రాస్ ఆవరణలోని కేంద్రీయ విద్యాలయ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో రూ. 13,000 కోట్లకు పైగా విలువైన పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

చెన్నై మెట్రో ఫేజ్-2 ప్రారంభం

చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-2 కింద కారిడార్-4లోని పూనమల్లి - వడపళని మార్గాన్ని (సుమారు 15 కిలోమీటర్లు, 11 స్టేషన్లు) ప్రధాని మోదీ, సీఎం విజయ్‌తో కలిసి ప్రారంభించారు. మిగతా..2లో

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్

25 నగరాలకు మెట్రో సేవలు

- తమిళనాడు పర్యటనలో భాగంగా 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.
- చెన్నై విమానాశ్రయంలో ప్రధానికి గవర్నర్ ఆర్లేకర్, సీఎం విజయ్ ఘన స్వాగతంపలికారు.



ఢిల్లీ : దేశాభివృద్ధనే మంత్రంగా తీసుకొని ముందుకు సాగుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్ మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని కొనియాడారు. రక్షణ పరికరాల తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. 12 ఏళ్లలో అనేక రంగాల్లో మార్పులు తెచ్చినట్లు చెప్పారు. తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని వివరించారు. తమిళనాడు అభివృద్ధికి అండగా ఉండటంతో పాటు విజయ్ ప్రభుత్వానికి చేయూత అందిస్తామన్నారు. మిగతా..2లో

నష్టపోయే పరిస్థితి తెచ్చుకోవద్దు'..

ఎల్ నినో వేళ రైతులకు పొంగులేటి విజ్ఞప్తి



- ఇప్పటికే రైతులు సాగు చేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నదని, ప్రస్తుత పరిస్థితుల్లో రెండో పంట వేసి ఇబ్బందులు పడొద్దని విజ్ఞప్తి చేశారు.
- రెండో పంట వేసి, నీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి తెచ్చుకోవద్దని ప్రభుత్వ సూచనలను పాటించాలన్నారు.

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర జల వనరుల సంక్షోభ పరిస్థితులు నెలకున్నాయని అందువల్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇప్పటికే రైతులు సాగు చేసిన

ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా' రాంచందర్‌రావుకు మంత్రి పొన్నం సవాల్

ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదన్న మంత్రి పొన్నం సమగ్ర ప్రక్షాళన చేస్తే సరిగా చేయాలని డిమాండ్ చేశారు.



హైదరాబాద్: ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా తేదీ, సమయం చెప్పాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'సర్ 'లో ఏవైనా తప్పులు జరిగితే వాటిని సరిదిద్దుకుందామని, బీజేపీ కార్యకర్తలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిస్తే ప్రజాస్వామ్యానికి మేలు జరిగేదని సూచించారు. కానీ సర్ పై జరుగుతున్న ఆందోళనలను తప్పుబడుతూ, ఓటు హక్కు కోల్పోయిన వారు ఎవరైనా ఉన్నారా? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రశ్నించడం సరికాదని మంత్రి పొన్నం తీవ్రంగా మండిపడ్డారు.

అర్హులైన ఓటర్లకు అన్యాయం చేయొద్దు

ఓటరు జాబితా సమగ్ర ప్రక్షాళన చేస్తే సరిగా చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. ఓటు కోసం కొట్లాడే వారిని దూషించడం తగదన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలన్న మంత్రి, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడటం ఎన్నికల సంఘం బాధ్యత అని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న క్రమంలో ఎన్ని ఓట్లు తొలగించారు? వాటిలో అనర్హులైన వారి ఓట్లు ఎన్ని? అర్హులైన వారి ఓట్లు పొరపాటున తొలగించారా? అనే అంశాలపై స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఓట్ బచావో, దేశ్ బచావో నినాదంతో పోరాడాల్సిన అవసరం వచ్చిందని మంత్రి పొన్నం అన్నారు. 'ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా' - బీజేపీ చీఫ్ "బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మిగతా..2లో

'సర్' పేరుతో మైనారిటీల ఓట్ల తొలగింపు.. కేటీఆర్ సంచలన ఆరోపణలు



- 'సర్' పేరుతో ఎలక్షన్ కమిషనర్ మైనారిటీల ఓట్లను తొలగిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.
- కేంద్రప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని దుయ్యబట్టారు. 'సర్' పేరుతో ఇప్పటివరకు 13 కోట్ల మంది మైనారిటీల ఓట్లను తొలగించారని కేటీఆర్

సిద్ధిపేట, అక్టోబర్ 11: భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ 'సర్' పేరుతో మైనారిటీల ఓట్లను తొలగిస్తున్నారని.. వారి హక్కులను కాలరాసేలా కుట్రకు పాల్పడుతున్నారని మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

అమ్మవారి ఆశీస్సులతో ఏపీ సుభిక్షంగా వర్ధిల్లాలి: సీఎం చంద్రబాబు

ఆరాధించడం మన సంప్రదాయంలో ఎంతో విశిష్టమైనది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి" అని ఆకాంక్షించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని చంద్రబాబు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. హిందూ సంప్రదాయంలో దసరా పండుగకు, శరన్నవరాత్రి ఉత్సవాలకు ఉన్న ప్రాధాన్యతను ఆయన తన మాటల్లో గుర్తుచేశారు.

ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా' రాంచందర్‌రావుకు మంత్రి పొన్నం సవాల్

ఇదే నా సవాల్. ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా. తేదీ, సమయం చెప్పండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం ఇవ్వండి. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారు. హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల ఓట్ల సవరణ పేరుతో తీసేశారు. ఓట్ల తొలగింపుపై రికార్డులను పరిశీలించి ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. ఓటర్ల జాబితాలో ఏమైనా తప్పులుంటే వాటిని సరిదిద్దుకుందాం. మా నాన్న పేరులో చిన్న తేడా చూపి, నా ఓటు తొలగించే ప్రయత్నం జరిగింది." – పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ మంత్రి ఎన్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని మంత్రి పొన్నం ఆరోపించారు. తెలంగాణలోనే 70 లక్షల ఓట్లు, కేవలం ఒక్క హైదరాబాద్‌లోనే 40 లక్షల ఓట్లు పోయాయన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సమగ్ర ప్రక్షాళనను సరిగా చేయాలని, అంతేగానీ ఓటు కోసం కొట్లాడే వారిని దూషించడం తగదని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన వారికి అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు.

ఓటు కోల్పోయిన వారిని ఒక్కరినైనా తీసుకురాగలరా?

సర్ ప్రక్రియపై కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు శనివారం తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్రంలోని ఓటరు జాబితా నుంచి పేరు డిలీట్ అయిన ఒక్క ఓటరునైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ముందుకు తీసుకురాగలరా? అని ప్రశ్నించడంతో నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ దీటుగా స్పందించారు.

సర్' పేరుతో మైనారిటీల ఓట్ల తొలగింపు.. కేటీఆర్ సంచలన ఆరోపణలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. ఈ మేరకు సిద్ధిపేటలో నిర్వహించిన మైనారిటీల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని దుయ్యబట్టారు. 'సర్' పేరుతో ఇప్పటివరకు 13 కోట్ల మంది మైనారిటీల ఓట్లను తొలగించారని కేటీఆర్ తెలిపారు. దీనిపై దేశ రాజధానిలో యువత ధర్నాలు , రాస్తారోకోలు, నిరసనలు తెలుపుతున్నా.. కేంద్ర ప్రభుత్వంలో చలనం కలగడం లేదని విమర్శించారు. వారి నిరసన గళాన్ని అణచివేయడానికి.. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే.. ఢిల్లీ వ్యాప్తంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని నిలిపివేసిందని.. పెట్రోల్ బంకులను, రోడ్డు మార్గాలను మూసివేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఢిల్లీలోనే కాదు.. తెలంగాణలో కూడా ప్రభుత్వం ఇదే కుట్ర చేయబోతోందని.. మైనారిటీలంతా ఒకటై ఈ కుట్రను అడ్డుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

నష్టపోయే పరిస్థితి తెచ్చుకోవద్దు'.. ఎల్ నినో వేళ రైతులకు పొంగులేటి విజ్ఞప్తి

తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నదని, ప్రస్తుత పరిస్థితుల్లో రెండో పంట వేసి ఇబ్బందులు పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఇవాళ ఖమ్మం జిల్లాలో పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రెండో పంట వేసి, నీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి తెచ్చుకోవద్దని ప్రభుత్వ సూచనలను పాటించాలన్నారు.

కేంద్రం వద్దకు మంత్రులు:

ఎల్‌నినో ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్రంగా ఉందన్న మంత్రి.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గ బృందం ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలవనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి తెలంగాణలో నెలకొన్న పరిస్థితులను వివరిస్తామన్నారు. రాష్ట్రానికి అధిక ఆర్థిక సహాయం అందించేలా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, జీ రామ్ జీ పథకం కింద గ్రామాల్లో అదనపు పనిదినాలు కల్పించాలని కేంద్రాన్ని కోరుతామని చెప్పారు.

సీఎం విజయ్‌తో కలిసి తమిళనాడును ముందుకు తీసుకెళ్తాం

పూనమల్లి బైపాస్ నుంచి పోరూర్ వరకు ఇరు నేతలు కలిసి మెట్రో రైలులో ప్రయాణించి, విద్యార్థులు, పౌరులతో ముచ్చటించారు. ప్రధాని మోదీ యూపీఐ ద్వారా మెట్రో టికెట్ కొనుగోలు చేయడం విశేషం. భారత తయారీ రంగం పెరగడంలో తమిళనాడు పాత్ర కీలకమని ప్రధాని ప్రశంసించారు. 2014 నుంచి భారతదేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్ నిలిచిందని పేర్కొన్నారు. తూత్తుకుడిలోని చిదంబరనార్ పోర్ట్‌ను ప్రపంచ స్థాయి గ్రీన్ ఎనర్జీ అండ్ మెగా కంటైనర్ హబ్‌గా మార్చడానికి రూ. 17,000 కోట్లతో పనులు వేగవంతం చేస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. కార్యక్రమంలో ప్రసంగించిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్.. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చెన్నై మెట్రో ఫేజ్-3 పొడిగింపు (ఎయిర్‌పోర్ట్-కిల్‌పాక్కం, పూనమల్లి-సుంగువార్‌సత్రం) కు తక్షణమే ఆమోదం తెలపాలని ప్రధానిని కోరారు. చెన్నై నుంచి కన్యాకుమారి, చెన్నై నుంచి కోయంబత్తూర్ మార్గాల్లో హైస్పీడ్ రైల్ కారిడార్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ-చెన్నై ఇండిగో విమానంలో కలకలం.. శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్

శంషాబాద్ విమానాశ్రయానికి అత్యవసరంగా మళ్లించారు. వివరాల్లోకి వెళితే, ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో ఇండిగో విమానం 6ఈ6115 ఢిల్లీ నుంచి చెన్నైకి బయలుదేరింది. విమానం గాల్లో ఉండగా, ఓవర్ హెడ్ లగేజీ కంపార్ట్‌మెంట్‌లో ఉన్న ఓ ప్రయాణికుడి పవర్ బ్యాంక్ నుంచి అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. పొగలు రావడాన్ని గమనించిన క్యాబిన్ సిబ్బంది వెంటనే స్పందించి, విమానంలో అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. ముందుజాగ్రత్త చర్యగా, పైలట్ విమానాన్ని సమీపంలోని హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వైపు మళ్లించారు. విమానం శంషాబాద్‌లో సురక్షితంగా ల్యాండ్ అవ్వడంతో ప్రయాణికులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులు, సిబ్బంది అంతా క్షేమంగా ఉన్నారని ఇండిగో సంస్థ ప్రకటించింది. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. అగ్నిప్రమాదానికి దారితీసిన కచ్చితమైన కారణాలను, ఆ పవర్ బ్యాంక్ ఏ కంపెనీకి చెందినది అనే వివరాలను సేకరిస్తున్నారు. కాగా, విమాన ప్రయాణాల్లో లిథియం-అయాన్ బ్యాటరీలు, పవర్ బ్యాంకుల వల్ల అగ్నిప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నందున, వీటిని కేవలం క్యాబిన్ బ్యాగేజీలోనే ఉంచాలని, విమానంలో ఛార్జింగ్ చేయరాదని విమానయాన నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నిబంధనల ప్రాముఖ్యతను తాజా ఘటన మరోసారి గుర్తుచేసింది.

నేటి నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు



అక్టోబర్ 20వ తేదీ వరకు ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. రేపు (సోమవారం) ఉదయం 9 గంటలకు బంగారు తిరుచి ఊరేగింపు, రాత్రి 7 గంటలకు బ్రహ్మోత్సవాలలో తొలి వాహనమైన పెద్దశేష వాహన సేవ జరగనుంది. ఉత్సవాల నేపథ్యంలో ఈ నెల 20వ తేదీ వరకు ఎలాంటి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు ఉండవని టీటీడీ స్పష్టం చేసింది. స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించిన సిఫార్సు లేఖలను స్వీకరించబోమని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వదర్శనం కోసం 16 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతోంది. నిన్న (శనివారం) 79,737 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, హుండీ ద్వారా రూ. 3.71 కోట్ల ఆదాయం లభించింది. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున టీటీడీ తాగునీరు, అన్నప్రసాదం, భద్రత పరంగా పటిష్టమైన ఏర్పాట్లు చేసింది.

వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి



ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని కాకవాడ గ్రామంలో "అడవితల్లి బాట 2.0" కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తాము బాధ్యతలు స్వీకరించాక వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు విడుదల చేశామని, తమకు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రూ.2,052 కోట్ల అంచనా వ్యయంతో 2,569 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనలు నిర్మించనున్నట్లు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజావసరాలు తీర్చాల్సిన పందల కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేయడానికి, వాటిని తొలగించడానికి దుర్వినియోగం చేసిందని తీవ్రంగా విమర్శించారు. అదే నిధులతో ఎన్నో గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించి ఉండవచ్చన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసైనికులు ఎన్నో త్యాగాలు చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు అరెస్టు సమయంలోనూ రోడ్లపైకి వచ్చి పోరాడిన జనసైనికులు, వీరమహిళల త్యాగాలను మరువలేమని అన్నారు. వారి త్యాగాలకు గుర్తింపుగా, పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన కార్యకర్తలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కూటమి నాయకులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికలు జనసైనికుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ఉండాలని ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం ఎంతో క్లిష్టమైన ప్రక్రియ అని, కొండలను తొలచి, రాక్ కటింగ్ వంటి పనులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తాము నిర్మిస్తున్న రోడ్ల నాణ్యతను స్థానిక ప్రజలే పర్యవేక్షించాలని కోరారు. ఏమైనా లోపాలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ఉద్యానవనాల అభివృద్ధి, పర్యాటక రంగ ప్రోత్సాహం, మొబైల్ కనెక్టివిటీ వంటి చర్యలు చేపడుతున్నామని వివరించారు. అటవీ అనుమతులు వేగవంతం చేసి సెల్ టవర్లు, రహదారుల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కోరిన పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. అధికార అహంకారంతో ప్రజలను భయపెట్టే రోజులు పోయాయని, తప్పును ప్రశ్నించే ధైర్యంతో పాటు బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు.

ఆర్థిక నేరాల కేసుల నుంచి తప్పించుకునేందుకే జగన్ కాలయాపన చేస్తున్నారన్న మంత్రి

మొదటి పేజి తరువాయి



రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తనపై ఉన్న ఆర్థిక నేరాల కేసుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ ఎదుటివారిపై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. తన పత్రికలో తప్పుడు కథనాలు, కార్టూన్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. గుడ్డ కాల్చి ఎదుటివారి మీద వేయడం జగన్‌కు అలవాటుగా మారిందని, దర్యాప్తు సంస్థల విచారణకు రాజకీయ రంగు పులుముతున్నారని ఆరోపించారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ సుమారు రూ.48 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై 2011లో కాంగ్రెస్ హయాంలోనే సీబీఐ కేసులు నమోదు చేసిందని మంత్రి గుర్తుచేశారు. "షెల్ కంపెనీలను సృష్టించి, కంపెనీల వాటాల విలువను కృత్రిమంగా పెంచి, మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారనేది ప్రధాన ఆరోపణ. ఈ కేసుల నుంచి తప్పించుకునేందుకే ఇప్పుడు జగన్ నానా తంటాలు పడుతున్నారు" అని రవీంద్ర వివరించారు.

వివేకా హత్య నుంచి ఈడీ విచారణ వరకు.. అన్నీ నాటకాలే

తన బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. "అప్పట్లో చంద్రబాబుపై నిందలు వేస్తూ 'నారాసుర రక్త చరిత్ర' అంటూ సాక్షి పత్రికలో కథనాలు రాయించారు. కానీ, ఆయన చెల్లెలు సునీత న్యాయపోరాటంతో నిజాలు వెలుగులోకి వచ్చి, విచారణ తాడేపల్లి ప్యాలెస్ వైపు దారితీయలేదా?" అని జగన్‌ను ప్రశ్నించారు. ప్రస్తుతం ఈడీ విచారణ వేగవంతం అవుతుండటంతో, దానిని అడ్డుకునేందుకు జగన్ 4,000కు పైగా డిశ్చార్జ్ పిటిషన్లు వేసి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

అసత్యాల 'సాక్షి'.. దర్యాప్తు సంస్థలపై దుష్ప్రచారం

అవినీతి సొమ్ముతో ఏర్పాటైన సాక్షి పత్రిక, పేరుకు మాత్రమే సాక్షి అని, అది అసత్యాలకు నిలువుటద్దంగా మారిందని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఈడీ అనేది కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోని స్వతంత్ర దర్యాప్తు సంస్థ అని, రాష్ట్ర ప్రభుత్వానికి దానితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. "విచారణ వేగవంతం అవుతుంటే, దానిపై రాజకీయ కక్ష సాధింపు అని ముద్ర వేస్తూ సాక్షిలో కార్టూన్లు, కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది దర్యాప్తు సంస్థల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడమే" అని అన్నారు.

ఆర్థిక నేరాలు సమాజానికి క్యాన్సర్ వంటివి

ఆర్థిక నేరాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, సమాజానికి క్యాన్సర్ వంటివని సుప్రీంకోర్టే చెప్పిందని మంత్రి గుర్తుచేశారు. "డబ్బుంటే కేసులను ఏళ్ల తరబడి సాగదీయవచ్చా? కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా విచారణను ఆలస్యం చేయవచ్చా? ఇది న్యాయవ్యవస్థను అపహాస్యం చేయడమే" అని రవీంద్ర మండిపడ్డారు. తన స్వార్థం కోసం కన్నతండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును సైతం కేసుల్లో ఏ5గా చేర్చే పరిస్థితికి జగనే కారణమయ్యారని, ఇది సిగ్గుచేటని విమర్శించారు. 16 నెలలు జైలులో ఉన్నా జగన్‌లో మార్పు రాలేదని, ఇప్పటికీ 'రప్పా రప్పా' అంటూ యువతను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. తప్పు చేసినవారు చట్టం నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని, విచారణలో కొంత ఆలస్యం జరిగినా శిక్ష అనుభవించడం ఖాయమని హెచ్చరించారు. కేసుల విచారణను వేగవంతం చేసి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని దర్యాప్తు సంస్థలను, న్యాయస్థానాలను కోరారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా చట్టం నుంచి జగన్ తప్పించుకోలేరని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్- 25 నగరాలకు మెట్రో సేవలు

మొదటి పేజి తరువాయి



చెన్నైలో రూ.13 వేల కోట్లకుపైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 2014లో 5 నగరాలకే పరిమితమైన మెట్రో రైలు సేవలు ఇప్పుడు 25 నగరాలకు విస్తరించాయని గుర్తు చేశారు. ప్రభుత్వ అధినేతగా తన 25 ఏళ్ల సుదీర్ఘ సేవాకాలాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. "కొన్ని రోజుల క్రితం మీ అందరి ఆశీస్సులతో ప్రభుత్వాధినేతగా నేను 25 ఏళ్ల ముఖ్యమైన మైలురాయిని పూర్తి చేశాను. నేనెప్పుడు కూడా రాష్ట్ర అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి జరుగుతుందనే మంత్రాన్ని పాటిస్తూ ముందుకు సాగాను. ఒక ముఖ్యమంత్రిగా రాష్ట్రాల అంచనాలను నేను స్వయంగా అర్థం చేసుకున్నాను. ప్రధానమంత్రి అయిన తర్వాత ఆ ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రయత్నించడం సహా ప్రతి రాష్ట్రం తమ లక్ష్యాలను చేరుకునేలా కృషి చేశాను. దేశాన్ని బలోపేతం చేయాలంటే రాష్ట్రాలను బలోపేతం చేయడం అవసరం. అందుకే కేంద్ర ప్రభుత్వం తమిళనాడు వంటి రాష్ట్రాల్లో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' లేదా 'వోకల్ ఫర్ లోకల్' వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల వల్ల తమిళనాడుకు కూడా ప్రయోజనం చేకూరుతోంది. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుంది. విజయ్ ప్రభుత్వానికి కేంద్రం చేయూత అందిస్తోంది. దేశ తయారీరంగం అభివృద్ధిలో తమిళనాడు పాత్ర ఎంతో ఉంది. తయారీ రంగంలో తమిళనాడు మిగతా రాష్ట్రాల కంటే ముందుంది. తమిళనాడు అభివృద్ధిని చూసి కేంద్రం గర్విస్తోంది. పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది. రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం. తమిళనాడుకు వచ్చే ప్రాజెక్టుల వల్ల వేలమంది యువతకు ఉపాధి లభిస్తోంది.

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

పార్టీలకు అతీతంగా తమిళనాడు నాయకత్వంతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. సంవత్సరాలు గడిచినా, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తన నిబద్ధత స్థిరంగా ఉందన్నారు. "ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరుణానిధి, జయలలితతో మాట్లాడే అవకాశాలు చాలాసార్లు నాకు లభించాయి. నేను ప్రధానమంత్రి అయిన తర్వాత జయలలిత, పన్నీర్‌సెల్వం, పళనిస్వామి, ఎం.కె. స్టాలిన్‌లతో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. ప్రభుత్వాలు మారినప్పటికీ, తమిళనాడును అభివృద్ధి చేయాలనే, ఇక్కడి ప్రజలకు సేవ చేయాలనే నా సంకల్పం మాత్రం అలాగే ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌తో కలిసి ఈ ప్రయాణాన్ని ముందుకు సాగిస్తున్నాం." అని అన్నారు. "పట్టణీకరణ అనేది ఒక సవాలు కాదని, అది ఒక అవకాశమని నేను ఎప్పుడూ నమ్ముతాను. ఇందులో ప్రజా రవాణా కీలక పెద్ద పాత్ర పోషిస్తుంది. మెరుగైన రవాణా వ్యవస్థ కోసం కేవలం రోడ్లు వెడల్పు చేస్తే సరిపోదు. ఆధునిక నగరాలకు సమగ్రమైన మౌలిక సదుపాయాలు అవసరం. అందుకే గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా మెట్రో నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాం. 2014లో దేశంలోని 5 నగరాల్లో మాత్రమే మెట్రోలు నడిచేవి. ఈరోజు దేశవ్యాప్తంగా 25 నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులో ఉన్నాయి."

సీఎం విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రధాని ప్రయాణం

అంతకుముందు 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. చెన్నై విమానాశ్రయంలో దిగిన ప్రధానికి గవర్నర్ ఆర్లేకర్, సీఎం విజయ్ ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ వెలుపల ప్రధాని కాసేపు రోడ్‌షో నిర్వహించి కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం 4వేల 900 కోట్లతో నిర్మితమైన చెన్నై మెట్రో ఫేజ్-2లోని పూనమల్లి-వడపళని మార్గాన్ని ప్రధాని ప్రారంభించారు. స్వయంగా చెల్లింపు చేసి టికెట్ తీసుకున్న మోదీ, పోరూర్ నుంచి పూనమల్లి బైపాస్ స్టేషన్ వరకు విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించారు.

100 గిగావాట్ల దిశగా భారత్ అడుగులు- ప్రైవేట్ భాగస్వామ్యంతో 30 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి

మొదటి పేజి తరువాయి



సాధించడమే లక్ష్యంగా ప్రైవేట్ రంగానికి ద్వారాలు తెరిచినట్లు అణుశక్తి కమిషన్ చైర్మన్ అజిత్ కుమార్ మొహంతి వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రైవేట్ కంపెనీలు 7.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టి, 30 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లో 9 గిగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉండగా, ప్రభుత్వ సంస్థ భీజఁూ 24 రియాక్టర్లను నడుపుతోంది. మరో 17 రియాక్టర్ల నిర్మాణం జరుగుతోంది. అణురంగాన్ని వేగవంతం చేసేందుకు తెచ్చిన శాంతి చట్టంతో ప్రైవేట్ కంపెనీల ప్రవేశానికి మార్గం సుగమమైందని ఐదేళ్లలో ప్రైవేట్ సంస్థలూ రియాక్టర్లను నిర్వహిస్తాయని తెలిపింది. ఒక మెగావాట్ అణు విద్యుత్ ఉత్పత్తికి 25 కోట్లు ఖర్చవుతుందని, ఉక్కు, సిమెంట్, భారీ పరిశ్రమల అవసరాలకు స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల తయారీని ప్రభుత్వం పరిశీలిస్తోంది. "ప్రభుత్వ రంగ సంస్థ అయిన 'న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్' (భీజఁూ) ప్రస్తుతం 24 రియాక్టర్లను నిర్వహిస్తోంది. ప్రైవేట్ సంస్థలు కూడా అణు విద్యుత్ రంగంలోకి రావాలని మేము భావిస్తున్నాం. అందుకే కొత్తగా శాంతి చట్టాన్ని తీసుకువచ్చాం. రాబోయే ఐదేళ్లలో ఒకటి రెండు ప్రైవేట్ రంగ సంస్థలు రియాక్టర్లను నిర్వహిస్తాయని ఆశిస్తున్నాను. 2047 నాటికి వారి నుంచి సుమారు 30 +ఔ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మేము అంచనా వేస్తున్నాం. 1 వీఔ విద్యుత్ ఉత్పత్తికి సుమారు రూ. 25 కోట్ల ఖర్చు అవుతుంది" అని మొహంతి పేర్కొన్నారు. దేశీయ వనరైన తోరియంను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా భారత్ మూడంచెల అణు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తోంది. మొదటి దశలో యురేనియం ఇంధనంగా వాడే రియాక్టర్లను ఉపయోగిస్తారు. ఇవి పనిచేస్తున్నప్పుడు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు, ప్లూటోనియం-239ను కూడా ఉత్పత్తి చేయగలవు. వాడిన అణు ఇంధనాన్ని పునఃప్రక్రియ చేయడం ద్వారా దీనిని తిరిగి పొందవచ్చని మొహంతి అన్నారు. ఇలా తిరిగి పొందిన ప్లూటోనియంను ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ టెక్నాలజీ ఆధారంగా రెండో దశలో ఉపయోగిస్తారు. ఈ దశ అదనపు విచ్ఛిన్న పదార్థాల ఉత్పత్తికి మద్దతు ఇవ్వడానికి, చివరికి థోరియం వినియోగాన్ని సులభతరం చేయడానికి రూపొందించిందని అన్నారు. "మూడో దశలో థోరియంను అణు ఇంధనంగా ఉపయోగపడే విచ్ఛిన్న పదార్థంగా మార్చాలని భావిస్తున్నారు. థోరియంను ముందుగా తగిన విచ్ఛిన్న పదార్థంగా మార్చకుండా నేరుగా సంప్రదాయ రియాక్టర్ ఇంధనంగా ఉపయోగించలేరు. ఈ సాంకేతిక సవాలును అధిగమించి, దేశీయ వనరులను మరింతగా ఉపయోగించుకునే అణు ఇంధన చక్రానికి అంతిమంగా మద్దతు ఇవ్వడానికే భారత్ మూడు- దశల కార్యక్రమాన్ని రూపొందించింది." అని మొహంతి అన్నారు. మోనజైట్ కలిగిన సముద్రతీర ఇసుకతో ముడిపడి ఉన్న గణనీయమైన థోరియం వనరులు భారతదేశంలో ఉన్నాయి. "ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌తో సహా తీర రాష్ట్రాల్లో సముద్రతీర ఇసుక ఖనిజ నిక్షేపాలు ఉన్నాయి. వాటి నుంచి మోనజైట్‌ను వెలికితీయవచ్చు. వాటి నుంచి సరైన ప్రక్రియ ద్వారా థోరియంను తిరిగి పొందవచ్చు. ప్రపంచ థోరియం నిల్వల్లో 25 శాతం భారతదేశంలోనే ఉన్నాయి." అని ఆయన తెలిపారు. ఈ క్రమంలో తమిళనాడులోని కల్పక్కంలో స్వద

“గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్”లో భాగంగా

అక్టోబర్ 12 నుండి 17 వరకు వారోత్సవాలు’



దరువు న్యూస్: అనంతపురము, అక్టోబర్11: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “గ్లోబల్ హార్టికల్చర్ హబ్ -- రాయలసీమ రైజింగ్” కార్యక్రమంలో భాపథకాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అనంతపు-రము జిల్లాలో అక్టోబర్ 12 నుంచి 17వ తేదీ వరకు “గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు -- నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఁ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఓ. ఆనంద్, ఐ.ఏ.ఎస్. తెలిపారు. జిల్లాలో గుర్తించిన అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, సమగ్ర ఉ ద్యాన అభివృద్ధి కార్యక్రమంలోని వివిధ పథకాలు, వాటి అర్హత ప్రమాణాలు, ప్రభుత్వం అందించే సహాయం తదితర అంశాలను రైతులకు వివరించనున్నారు. అదే సమయంలో పథకాల వారీగా ఆసక్తి, అర్హత కలిగిన రైతుల నుంచి రైతు సేవా కేంద్రాల స్థాయిలోనే దరఖాస్తులు స్వీకరించనున్నారు.కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. సంబంధిత ఉద్యాన అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాల నిర్వహణను పర్యవేక్షించి, రైతులకు పూర్తి స్థాయిలో సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల స్థాయిలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్లు, లు కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతిరోజూ పథకాల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలను నివేదించాల్సి ఉంటుంది. ప్రతి అర్హత గల రైతుకు పథకాలపై సమాచారం అందేలా చర్యలు తీసుకుని, ఆసక్తి కలిగిన రైతుల నుంచి పూర్తి వివరాలతో దరఖాస్తులను రైతు సేవా కేంద్రాల వద్దే స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, సన్నకారు రైతులు, ఎస్సీ/ఎస్టీ రైతులు మరియు మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, నోటిపై చేసిన క్లస్టర్ గ్రామాల్లో ముందుగా పూర్తి స్థాయిలో పథకాల అమలుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కావున జిల్లాలోని అర్హులైన ఉద్యాన రైతులందరూ అక్టోబర్ 12 నుంచి 17వ తేదీ వరకు తమ సమీప రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి, పథకాల వివరాలు తెలుసుకొని, తమకు వర్తించే పథకాల కింద దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖురాన్ కంఠస్థ పురస్కారం..



దరువు న్యూస్ 11: హిందూపురం పట్టణం లోని దారుల్ ఉలూమ్ గౌసియా అరబిక్ పాఠశాల లో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షత న దివ్య గ్రంధం ఖురాన్ కంఠస్థం చేసిన ముగ్గురు హాఫిజ్ ఏ ఖురాన్ లకు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షత న ఖురాన్ కంఠస్థ పురస్కారం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు హాజీ అబ్దుల్ ఘనీ ఖాన్ ముఖ్య అతిథులుగా మౌలానా సయీద్ బాఖ్వీ. మౌలానా రహం తుల్లా సేఠ్. జామియా మసీదు ముతవల్లీ జానీ.ఆడిటర్ జబీ ఉబెదుల్లా హుసేన్.మౌలానా షాబుద్దీన్ ముతవల్లీ సుబహాన్ తదితరులు హాఫిజే ఖురాన్ లనుఖురాన్ కంఠస్థ పు-రస్కారం తో సత్కరించి దుశ్శాలువ లతో సత్కరించారు

బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న వైసీపీకి ప్రజలే బుద్ధి చెబుతారు



అనంతపురం, అక్టోబర్ 11, దరువు న్యూస్ న్యూస్ : బీసీలకు రాజకీయంగా, సామాజికంగా ప్రధాన్యత లేకుండా చేస్తున్న వైసీపీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి ఖరారు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో టవర్ క్లాక్ సర్కిల్ వద్ద ఈ భారీ ర్యాలీ ప్రారంభమైంది. వేలాదిమంది బీసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. టవర్ క్లాక్ నుంచి ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన సాగింది. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ బీసీలంటే టీడీపీ, టీడీపీ అంటే బీసీలన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచే స్వర్గీయ ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించారని గుర్తుచేశారు. 1987లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ఇస్తే, 1995లో సీఎం చంద్రబాబు నాయుడు దాన్ని 34 శాతానికి పెంచారని వివరించారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ రిజర్వేషన్లను 24శాతానికి కుదించి, దాదాపు 11వేల మంది బీసీలకు పదవులు లేకుండా ద్రోహం చేసిందని ధ-్వజమెత్తారు. 34శాతం రిజర్వేషన్ల కోసం తాము హైకోర్టు, సుప్రీంకోర్టులకు వెళ్లినా వైసీపీ అడ్డుకుందని విమర్శించారు. కోర్టుల ద్వారా అడ్డుకున్నా.. పార్టీ పరంగా బీసీలకు 34శాతం రిజర్వేషన్ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శ్రీకాకుళంలో అచ్చెన్నాయుడు నుంచి పెనుకొండలో సవితమ్మ వరకు ఎంతో మంది బీసీలను మంత్రులను చేశారని, అనంతపురం జిల్లాలో ఇద్దరు ఎంపీ స్థానాలు, జిల్లా పార్టీ అధ్యక్ష పదవి కూడా బీసీలకే ఇచ్చి గౌరవించామని



తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తూ వారి వెంట నడు-స్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. బీసీల పితామహుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కోర్టుల ద్వారా చట్టబద్ధంగా ఇబ్బందులు సృష్టించాలని వైసీపీ చూసినప్పటికీ, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం ప్రాతినిధ్యం కల్పించి తీరుతుందని స్పష్టం చేశారు. గతంలో బీసీ సబ్ ప్లాన్ ద్వారా కూడా బీసీలకు న్యాయం చేశామని గుర్తుచేశారు. బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వైసీపీకి రాబోయే రోజుల్లో బీసీ సమాజం గట్టి బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. బీసీలు ఎక్కడున్నా సరే వారికి టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి న్యాయం చేస్తుందన్నారు.

ఉమా నగర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం..



దరువు న్యూస్, 11: అనంతపురం నగరం 16వ డివిజన్ పరిధిలోని ఉ మా నగర్ లో రాగే శ్రీనివాసులు(సైకిల్ షాప్ సీనా) ఆధ్వర్యంలో నేత్ర జ్యోతి ట్రస్ట్ , అనంతపురం పట్టణానికి చెందిన అరవింద్ కంటి వైద్యశాల సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం దాకా 100 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలతో పాటు ఉచిత బిపి , షుగర్ టెస్టులను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి డివిజన్ లోని ప్రజలు హాజరై కంటి, షుగర్, బి.పి పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకున్నారు. ఉచిత కంటి వైద్య పరీక్షల్లో 25 మందికి కంటి శస్త్ర చికిత్స లు చేయాలని వైద్యులు నిర్ధారించారు. వీరికి ఆరోగ్యశ్రీ ద్వారా కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శాస్త్ర చికిత్సలు చేయించడం జరుగుతుందని ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు నాగే శ్రీనివాసులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుల్లే రామకృష్ణ,బిల్లే నాగార్జున,చెరుకూరి కొండన్న,బండి శ్రీధర్ ,షౌకత్ , పవన్ కుమార్, హరి, ప్రకాష్, హర్ష, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణుల సమాయత్తం

పెనుకొండ అనంత రైటర్స్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. పెనుకొండ మండలంలోని ముని‌మడుగు, గుట్టూరు, పరిగి మండలంలోని కొడిగెనహళ్లి, శ్రీరంగరాజుపల్లి గ్రామ పంచాయ-ుతీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె ఐడీ కార్డులు పంపిణీ చేశారు. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచుకుని, ఐకమత్యంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు సమష్టిగా సిద్ధం కావాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.







నేటి నుంచి గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు

రూ.1,600 కోట్లతో ఉద్యాన రంగ అభివృద్ధి

జిల్లా ఉద్యాన అధికారి



పుట్టపర్తి, : రాయలసీమ సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం (ఐహెచ్‌డీపీ)లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలో అక్టోబర్ 12 నుంచి 17వ తేదీ వరకు అన్ని రైతు సేవా కేంద్రాల్లో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉద్యాన అధికారి కె. జయకుమార్ బాబు తెలిపారు.రాయలసీమను అంతర్జాతీయ స్థాయి ఉద్యాన ఉత్పత్తులు, ప్రాసెసింగ్, ఎగుమతులకు కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందన్నారు. జిల్లాలో మూడు దశల్లో సుమారు రూ.1,600 కోట్ల పెట్టుబడితో 32 మండలాల్లోని 23 ఉద్యాన క్లస్టర్ల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చనున్నట్లు పేర్కొన్నారు.వారోత్సవాల్లో ఉద్యాన పంటల విస్తరణ, సూక్ష్మ సేద్యం, ఆధునిక సాగు పద్ధతులు, యాంత్రీకరణ, పంటకోత అనంతర నిర్వహణ, శీతలీకరణ, మార్కెటింగ్, ఎగుమతులపై అవగాహన కల్పిస్తారు.అర్హులైన రైతులను గుర్తించి రైతు సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసి, దరఖాస్తులు స్వీకరిస్తారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి కోరారు.

ఓడిచెరువులో రూ.52.91 కోట్లతో 56 అభివృద్ధి పనులు ప్రారంభం

ఓడిచెరువు, : పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఓడిచెరువు మండలంలో రూ.52.91 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 56 అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం శ్రీకారం చుట్టారు.మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోందని, పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు రూ.1.51 లక్షల కోట్ల పెట్టుబడులతో పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఆమడగూరు మండలంలో ప్రతిపాదించిన రూ.51 వేల కోట్ల రిలయన్స్ సోలార్ ప్రాజెక్టుతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జెడ్పీ పాలనను గాడిలో పెడతారా?

అనంతపురం : జిల్లా పరిషత్ పాలనను గాడిలో పెట్టడం, పరిపాలనలో పారదర్శకత పెంచడం అనంతపురం జెడ్పీకి కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు సవాల్‌గా మారింది. జెడ్పీ సీఈఓగా విజయలక్ష్మి, డిప్యూటీ సీఈఓగా సమత బాధ్యతలు చేపట్టడంతో పాలనలో మార్పులు వస్తాయని ఉ ద్యోగులు, ప్రజలు ఆశిస్తున్నారు.జెడ్పీలో గత కొంతకాలంగా పరిపాలన, ఉద్యోగుల బదిలీలు, డిప్యూటేషన్లు, కారుణ్య నియామకాలు, పనుల కేటాయింపుల విషయంలో వివాదాలు, ఆరోపణలు ఉన్నట్లు విమర్శలు వ్యక్తమయ్యాయి. కొన్ని వ్యవహారాల్లో బయటి వ్యక్తుల జోక్యం, అక్రమ వసూళ్ల ఆరోపణలు కూడా వచ్చినట్లు



సమాచారం.ఉద్యోగుల మధ్య ఫిర్యాదులు, విభేదాలు కూడా అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ వివరాలు అందుబాటులో లేవు. శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరం ఉద్యోగుల బదిలీలు, సర్దుబాట్ల అంశాలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు పరిపాలనను సమీక్షించి, పెండింగ్ సమస్యలను పరిష్కరించి, నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించడం కూడా కీలకం. కొత్త అధికారులు జెడ్పీ పాలనలో పారదర్శకతను పెంచి, ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ సంస్థ పనితీరును మెరుగుపరుస్తారా అన్నది వేచి చూడాలి

బీసీ రిజర్వేషన్ల పేరుతో పదే పదే వంచన



- కమిషన్ నివేదికపై చర్చ, ఆమోదం లేకుండానే నాలుగు రోజుల్లో ప్రకటన
- జగన్ హయాంలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం.. చంద్రబాబు పాలనలో హామీలకు తూట్లు
- బీసీలకు 34శాతం రిజర్వేషన్లపై రెండేళ్లుగా కాలయాపన
- స్థానిక సంస్థల ఎన్నికల కోసం డెడికేటెడ్ కమిషన్ పేరుతో డ్రామా
- బీసీలకు వెన్నుపోటు పొడిచిందే కాకుండా టీడీపీ నేతల సంబరాలు
- జీవోల పేరుతో బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం..
- చట్టబద్ధ రిజర్వేషన్లే మా డిమాండ్ : రమేష్ గౌడ్ స్పష్టీకరణ

తాడేపల్లి, అక్టోబర్ 11, దరువు న్యూస్ :

రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికపై ఎటువంటి చర్చ జరగకుండా, అసెంబ్లీలో లేదా మంత్రివర్గంలో ఆమోదం లభించకుండా కేవలం నాలుగు రోజుల్లోనే నేరుగా ప్రకటన చేయడం చంద్రబాబు మోసపూరిత రాజకీయాలకు నిదర్శనమని వైఎస్సార్సీపీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ మండిపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆగస్టు 14న నివేదిక ఇచ్చిన తర్వాత, దానిపై సమగ్ర చర్చ జరగకుండా, తగిన ఆమోద ప్రక్రియ పూర్తయిందా అన్న స్పష్టత లేకుండానే ఆగస్టు 18న ప్రభుత్వం ప్రకటన చేయడాన్ని ఆయన ప్రశ్నించారు. ఆగస్టు 19న జీవోలు జారీ చేసి బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని చెప్పడం, మరోవైపు టీడీపీ నాయకులు పాలాభిషేకాలు, ఊరేగింపులు, సంబరాలు చేసుకోవడం బీసీ సమాజాన్ని అవమానించడమేనని విమర్శించారు. బీసీల రిజర్వేషన్ల పేరుతో చంద్రబాబు ఆడుతున్న డ్రామాల వల్ల యావత్ బీసీ సమాజం తీవ్ర ఆవేదనకు, ఆగ్రహానికి గురవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చట్టబద్ధంగా అమలు చేయకుండా బీసీలను పంచించారని, న్యాయస్థానాల్లో ఎదురైన పరిణామాల తర్వాత కూడా ప్రభుత్వం తన వైఖరి మార్చుకోలేదని ఆరోపించారు. బీసీలకు నిజంగా న్యాయం చేయాలంటే పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేసి, రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్ గారి హయాంలో బీసీలకు కల్పించిన రాజకీయ ప్రాధాన్యం, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశాల కోసం తీసుకొచ్చిన చట్టం వంటి చర్యలను గుర్తుచేస్తూ, బీసీల హక్కుల కోసం వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగుతుందని రమేష్ గౌడ్ స్పష్టం చేశారు.

ఎన్నికలొస్తేనే చంద్రబాబుకి బీసీలు గుర్తొస్తారు

టీడీపీకి ఎన్నికలు వచ్చినప్పుడే బీసీలు గుర్తుకొస్తారు, ఎన్నికలు అయిపోయాక ఇచ్చిన హామీలను మర్చిపోయి బీసీలను మోసం చేయడం అలవాటుగా మారింది. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు చట్టపరంగా 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. రెండేళ్ల పాటు కాలయాపన చేసి, చివరకు రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను నియమించి, ఆ కమిషన్ నివేదికపై సమగ్ర చర్చ జరపకుండా, తగిన ఆమోద ప్రక్రియపై స్పష్టత ఇవ్వకుండా హడావుడిగా ప్రకటనలు చేశారు. నివేదికపై చర్చ లేదు, ఆమోదం లేదు, కానీ బీసీలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేసేశామని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగా, కోర్టుకు వెళ్లే ప్రమాదం ఉందని ఆయనే అసెంబ్లీలో చెప్పారంటే, న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిసి కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం? బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించకుండా, పార్టీ పరంగా 34 శాతం ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టడం మోసం కాదా? ఇచ్చిన హామీని అమలు చేయకుండా, కోర్టుల్లో ఎదురైన పరిణామాల తర్వాత కూడా బీసీలకు క్షమాపణ చెప్పకుండా పాలాభిషేకాలు చేయించుకోవ దం బీసీలను వంచించడం కాక ఇంకేమిటి?

మంత్రులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు?

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి జీవోలు జారీ చేయడం, ఆ తర్వాత న్యాయస్థానాల్లో ఎదురైన పరిణామాలతో సమస్య పరిష్కారం కాకపోవడం, ఇప్పుడు పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం ద్వారా బీసీలను మరోసారి మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తే చట్టబద్ధమైన హక్కులు వచ్చినట్లా, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వు చేసిన స్థానాల్లో అన్ని పార్టీల అభ్యర్థులకు, స్వతంత్ర అభ్యర్థులకు కూడా వర్తించేలా చట్టం ఉంటేనే నిజమైన న్యాయం జరిగినట్లా.. సమాధానం చెప్పాలి. బీసీలకు నిజంగా చిత్తశుద్ధితో న్యాయం చేయాలంటే పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్‌లో చేర్చే దిశగా ఎందుకు ప్రయత్నించడం లేదు? చంద్రబాబు ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్లినా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం కోసం ఒక్కసారైనా గట్టిగా అడిగారా? కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, సత్యప్రసాద్, పార్థసారథి వంటి నాయకులు న్యాయ నిపుణులతో చర్చిస్తామని చెప్పిన తర్వాత సాధించిన ఫలితం ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలి. బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా, కేబినెట్ సమావేశాల్లో కొత్త కొత్త రిజర్వేషన్ల లెక్కలు ప్రకటిస్తూ కాలయాపన చేయడం ఆపి, చట్టబద్ధమైన పరిష్కారం చూపాలి. బీసీలను ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వాడుకొని, ఆ తర్వాత వారి హక్కులను విస్మరిస్తే ఈ సమాజం మిమ్మల్ని ప్రశ్నించకుండా ఉండదు.

జగన్ హయాంలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం

ఇన్నాళ్లూ బీసీలను ఎన్నిసార్లు మోసం చేసినా చెల్లుబాటవుతుందని చంద్రబాబు అనుకున్నారు, కానీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీలకు రాజకీయ గుర్తింపు, గౌరవం, ప్రాతినిధ్యం కల్పించి నోరు లేని కులాలకు సైతం మాట్లాడే అవకాశం ఇచ్చారు. జగన్ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు దాదాపు 50శాతం వరకు రాజకీయ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకున్నారు. 13 మేయర్ పదవుల్లో తొమ్మిది, 13 జిల్లా పరిషత్ చైర్మన్ పదవుల్లో ఆరు, 636 ఎంపీపీ స్థానాల్లో 239, 84 మున్సిపల్ చైర్‌పర్సన్ పదవుల్లో 44 స్థానాలు బీసీలకు దక్కేలా ప్రాధాన్యం కల్పించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు నామినేటెడ్ పదవులు, నామినేటెడ్ పనుల్లో 50 శాతం అవకాశాలు కల్పించే చట్టాన్ని తీసుకొచ్చారు, ఆ చట్టం ఇప్పటికీ అమల్లో ఉంది. బీసీలకు రాజకీయంగా మాత్రమే కాకుండా విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లోనూ అవకాశాలు కల్పించేందుకు ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ బోధన, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, గ్రామ సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా పేదలకు అండగా నిలిచారు. 2019లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఉపముఖ్యమంత్రి పదవుల్లోనూ ప్రాతినిధ్యం కల్పించిన జగన్ విధానానికి, ఇప్పుడు ఒకే సామాజిక వర్గానికి ఉప ముఖ్యమంత్రి పదవి పరిమితం చేసిన చంద్రబాబు వైఖరికి మధ్య తేడాను బీసీ నాయకులు ఆలోచించాలి. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, వారి కోసం పనిచేసిన వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, మళ్లీ బీసీల పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలి. బీసీలకు చట్టబద్ధమైన 34శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు, వారికి దక్కాల్సిన రాజకీయ గౌరవం, హక్కులు సాధించే వరకు వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగిస్తుంది. ఇప్పటికైనా బీసీ సమాజం ఈ మోసపూరిత రాజకీయాలను తిప్పికొట్టి వైఎస్సార్సీపీ వైపు నిలవాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

గుంతకల్ అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీలో సంగీతకి చోటు

- అవకాశం కల్పించిన పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు
- జనసేన పార్టీ వీర మహిళ ఏం.సంగీత



పామిడి, అక్టోబర్ 11, దరువు న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంలో భాగంగా క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించే గుంతకల్ అసెంబ్లీ కో ఆర్డినేషన్ కమిటీలో పామిడికి చెందిన వీర మహిళ నాయకురాలు ఎం.సంగీతకి చోటు దక్కింది. ఈ అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి వీర మహిళా నాయకురాలు ఎం.సంగీత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలలో మహిళలకు పవన్ కళ్యాణ్ అత్యున్నతమైన గౌరవాన్ని ఇస్తున్నారని, వారు నాకు అప్పగించిన బాధ్యతను గౌరవంగా భావించి పనిచేస్తానని, రానున్న ఎన్నికలలో కూడా మహిళలకు సముచిత స్థానాన్ని జనసేన పార్టీ ఇస్తుందని ప్రజాసేవకై నా వంతు మరింత బాధ్యతతో పనిచేస్తానని తెలియజేశారు.

ఆలయంలో వైభవంగా దసరా నవరాత్రులు

- శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం

పామిడి, అక్టోబర్ 11, దరువు న్యూస్ :





శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ భవసార క్షత్రియ అంబా భవాని దేవాలయంలో దేవీ నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు భక్తులకు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో అద్భుతంగా దర్శనమిచ్చారు. మనస్సుకు ఆహ్లాదాన్ని ప్రశాంతతను చేకూర్చే ఈ బాల రూప అవతారంలో కొలువుదీరిన అంబా భవాని మాతను దర్శించుకోవడానికి భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించి రంగురంగుల పుష్పాలు విశేష ఆభరణాలతో జగన్మాతను ముగ్ధమనోహరంగా అలంకరించారు. బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి అనుగ్రహం కోసం మహిళా భక్తులు కుంకుమార్చనలు లలితా సహస్రనామ పారాయణాలు చేశారు. చిన్న పిల్లలకు మంచి విద్య విజ్ఞానం ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటూ అమ్మవారికి నివేదనలు సమర్పించారు. భవసార క్షత్రియ ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఆలయ ప్రాంగణమంతా భక్తి కీర్తనలు వేద మంత్రోచ్చారణలతో మారుమోగింది. దర్శనానంతరం భక్తులకు ఆలయ కమిటీ తరఫున తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజూ అమ్మవారు ఒక్కో విశేష అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొని తరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

క్యాన్సర్ బాధితురాలికి నిత్యవసరాలు, నగదు అందజేత

అనంతపురం, అక్టోబర్ 11, దరువు న్యూస్ :



నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎన్.నిర్మలమురళి, అధ్యక్షుడు పురుషోత్తమ మురళీకృష్ణ ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితురాలికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులతోపాటు రూ.5వేల నగదును అందించారు. నగరంలోని తపోవనానికి చెందిన రత్నమ్మ అనే మహిళ కొంతకాలంగా బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారి కుటుంబాన్ని నిర్మలమురళి పరిశీలించారు. ఆదివారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పురుషోత్తమ మురళీకృష్ణ చేతుల మీదగా రెండు నెలలకు సరిపడా 35 రకాల నిత్యవసర వస్తువులతోపాటు ఒక బియ్యం ప్యాకెట్ రూ.5వేల నగదును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరంలోనూ ఆపదలోన ఉన్నవారికి వీలున్న ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఎమ్మెల్యే దగ్గుపాటి భారీ అభివృద్ధి పనుల జోరు

- ఒకే రోజు రూ.3.84 కోట్లతో అభివద్ధి పనులకు భూమి పూజలు
- రూ.2.70 కోట్లతో మున్సిపల్, పల్లె పండుగ కింద రూ.1.13కోట్లతో పనులు
- ఎన్టీఆర్ మంజూరు చేసిన 30 ఏళ్ల నాటి ధోబీఘాట్‌కు మహర్దశ
- డంపింగ్ యార్డ్ లేని అనంతను చూస్తారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, అక్టోబర్ 11, దరువు న్యూస్ :

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మరోసారి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభివృద్ధి పనుల జోరు కనిపించింది. ఒకేరోజు రికార్డు స్థాయిలో మొత్తం రూ.3.84 కోట్ల వ్యయంతో పలు డివిజన్లలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన ఆదివారం ఘనంగా భూమి పూజలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్, అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి రాజీవ్ కాలనీ పంచాయితీలో పల్లె పండుగ3.0 ద్వారా నూతన సిసి రోడ్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భూమి పూజ నిర్వహించారు. రూ.27లక్షలతో రాజీవ్ చిల్డ్రన్ పార్క్ లో పలు పనులు, శారదా నగర్‌లో రూ.42లక్షలతో స్టార్మ్ వాటర్ డ్రైన్, సాయి నగర్, జీసెస్ నగర్, అశోక్ నగర్, గంగానగర్ పరిసరాల్లో మొత్తం రూ.1.32కోట్లతో సీసీ రోడ్ల పనులు, అశోక్ నగర్, సంగమేష్ నగర్ ప్రాంతాల్లో రూ.49.48 లక్షలతో సీసీ డ్రైన్లు, కల్వర్టులు, అశోక్‌నగర్‌లో రూ.20లక్షలతో కాంపౌండ్ వాల్, అరుణోదయ కాలనీ ధోబీఘాట్‌లో రూ.18.70లక్షలతో వాటర్ టబ్‌ల పునర్నిర్మాణ పనులకు భూమి పూజలు చేశారు. అలాగే పల్లె పండుగ-2 కింద నారా లోకేష్ కాలనీలో రూ.1.13కోట్లతో 6పనులు, రాజీవ్ కాలనీ, రామయ్య కాలనీలో రూ.0.67లక్షలతో 7 పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఒక ప్రణాళికా బద్ధంగా నగర రూపురేఖలను మారుస్తున్నామని చెప్పారు. నగరంలో గత 30 నుండి 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో దీర్ఘకాలిక సమస్యలకు తాము పరిష్కారం చూపించామన్నారు. దాదాపు 30 ఏళ్ల క్రితం అరుణోదయ కాలనీలో నంద మూరి తారకరామారావు రజకుల కోసం దోబీ ఘాట్ మంజూరు చేశారన్నారు. కాలక్రమేణా పాడైపోయిన ఆ దోబీఘాట్ మరమ్మతులు, ఆధునీకరణ పనులను ఈరోజు నా చేతుల మీదుగా తిరిగి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేవలం ఈ రెండేళ్ల కాలంలోనే నగరంలో రూ.300కోట్లతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కోటి 85 లక్షల టన్నుల చెత్తను పేరుకుపోయేలా చేసిందని, నగరంలో కూడా 3 లక్షల టన్నులతో డంపింగ్ యార్డ్ పెద్ద సమస్యగా మారిందన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రూ. 17 కోట్లతో సరికొత్త డ్రైష్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ తీసుకువస్తున్నామని చెప్పారు. మరో రెండు నెలల్లో నగరంలో పూర్తి స్థాయిలో చెత్తను క్లియర్ చేస్తామని, భవిష్యత్తులో ఇక్కడ డంపింగ్ యార్డ్ అనేదే కనిపించకుండా చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల సహకారంతో మరిన్ని ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

నిరంతర అధ్యయనంతోనే శాస్త్రీయ దృక్పథం సాధ్యం

- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం గేయానంద్




అనంతపురం, అక్టోబర్ 11, దరువు న్యూస్ :

నిరంతరం పుస్తకాల అధ్యయనంతోనే మనం కోరుకునే శాస్త్ర దృక్పథాన్ని సాధించగలమని మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్ పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక ముఖ్య ఉద్దేశం విజ్ఞానాన్ని సమాజంలోకి తీసుకెళ్లడమన్నారు. ఈ బాధ్యత నాయకులగా మనందరి పైన ఉంటుందని తెలిపారు. ఇలాంటి సందర్భంలో ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులను క్షుణ్ణంగా తెలుసుకునే ప్రయత్నంలో పుస్తకాలు మనకు ఎంతగానో ఉపయోగపడతాయని వాటి ద్వారానే మనం అనుకున్నది సాధించగలమని ఆయన చెప్పారు. ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని శాస్త్రీ ఆలోచనను పెంపొందించడం ఒక్క రోజులో జరిగేది కాదని నిరంతరం శ్రమించాల్సిన అవసరమని అన్నారు. ఒక దేశం యొక్క అభివృద్ధి ఆ దేశ ప్రజల శాస్త్రీయ ఆలోచన మీద ఆధారపడి ఉంటుందని అలాంటి సాధన దిశగా మన కృషి జరగాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజం కోసం గత 30 సంవత్సరాలకు పైగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నామని గేయానంద్ గుర్తు చేశారు. అలాంటి వాటిని ప్రచారం చేసి మూఢనమ్మకాల పేరుతో ప్రజలను మోసం చేసే వాళ్ళు కూడా రోజురోజుకు అధికమవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కృషి మరింతగా పెరగాలని రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు తెలిపారు. రాష్ట్ర ప్లీనం డిసెంబర్ రెండో వారంలో రాజమండ్రిలో జరుగుతుందని ఫ్యూచర్ ఆఫ్ ఇండియా పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రజలతో మమేకమై అనేక కార్యక్రమాలు నిర్వహించ బోతున్నామని ఆయన వివరించారు. శాస్త్రీయ దృక్పథం పెంపొందించే ప్రయత్నం పాఠశాల స్థాయి విద్యార్థుల నుండే మొదలవ్వాలని అప్పుడు మాత్రమే సమాజాన్ని త్వరితగతిన మార్చగలమని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీరన్న తెలిపారు. ప్రతి హై స్కూల్లో సైంటిఫిక్ టెంపర్‌కు సంబంధించిన కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించే ప్రయత్నం చేయాలని ఆయన జెవివి నాయకులకు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు కె.చిత్తప్ప అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన, సాకే భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీర రాజు, సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, పి.వెంకట్రామిరెడ్డి, ఎన్.రంగనాథ్, సత్య నారాయణ, నాగరాజు, తిప్పేస్వామి, సోమశేఖర్, గాంగే నాయక్, నాగరత్నమ్మ, గోపాల్ నాయక్, తిరుపాల్, రామిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామకృష్ణ, నరసింహుడు, విజయ్ కుమార్, శివానంద, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి శ్రేణులు సమాయత్తం కావాలి

అనంతపురం, అక్టోబర్ 11, దరువు న్యూస్ :

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ, కూటమి శ్రేణులతో సీఎం చంద్రబాబు నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ పరిశీలకులు, ముఖ్య నేతలతో సీఎం స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, కూటమి పార్టీల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, ప్రత్యర్థుల నుంచి వచ్చే దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టే అంశాలపై నాయకులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. కూటమి పార్టీల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసుకుంటూ అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించేలా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఎన్నికల్లో పార్టీపరంగా 34శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల రాజకీయ సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు.



Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.